
అంబులెన్స్‌లు వెళ్లేదెట్లా..? 2

2 గిరిజనుల ఆరాధ్యదైవం సేవాలాల్



ఘనంగా మేడే 2



www.aksharatoday.com

# అక్షర టుడే

TOWARDS... TRUTH. TRUST. TREND











**పదో తరగతి ఫలితాల్లో నిజామాబాద్ నగరానికి చెందిన కాకతీయ ఒలింపియాడ్ విద్యార్థిని క్రితి స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించిన విషయం తెలిసిందే. 596 మార్కులతో రాష్ట్రంలోనే టాపర్‌గా నిలిచింది. ఈ నేపథ్యంలో విద్యార్థిని 'అక్షరటుడే'తో తన మనోగతాన్ని పంచుకుంది. తాను రాష్ట్రస్థాయి ర్యాంకు సాధించడానికి దోహదపడిన అంశాలను వెల్లడించింది. – అక్షరటుడే ఇందూరు**

# పక్కా ప్రణాళికతో చదివా..

- సబ్జెక్టుల వారీగా నిత్యం సాధన చేశా
- దోహదం చేసిన స్కూల్ బోధనా విధానం
- టెన్త్ స్టేట్ ఫస్ట్ ర్యాంకర్ క్రితి మనోగతం

పక్కా ప్రణాళికతో చదవడం వల్లే స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించగలిగానని విద్యార్థిని క్రితి తెలిపింది. "నాకు చిన్ననాటి నుంచి చదువంటే ఎంతో ఆస్తకి. సబ్జెక్టుల వారీగా టైంటేబుల్ ఏర్పాటు చేసుకుని ప్రిపేర్ అయ్యేదానిని. నిత్యం తెల్లవారుజాము నుంచే పుస్తకాలు పట్టేదాన్ని. అంతేకాకుండా పాఠశాలలో నిర్వహించే డెయిలీ టెస్టులు ఎంతో దోహదపడ్డాయి. దీంతో ఐదు సబ్జెక్టుల్లో వంద మార్కుల సాధించగలిగాను. కేవలం హిందీ సబ్జెక్టుల్లో మాత్రమే 96 మార్కులు వచ్చాయి. ప్రధానంగా ఇంటర్నల్స్‌లో అన్ని సబ్జెక్టుల్లోనూ 20/20 వచ్చాయి.." అని తెలిపింది.



## స్కూల్‌లో నిత్యం పరీక్షలతో..

నేను స్టేట్ ఫస్ట్ ర్యాంకు సాధించడానికి 'కేవోఎస్'లో చదవడం ఎంతో దోహదపడింది. అక్కడ నిత్యం స్లిప్ టెస్టులు నిర్వహించేవారు. అలాగే ప్రత్యేకంగా స్టడీ అవర్స్ ఉండేవి. వీటి వల్ల నేను అన్ని సబ్జెక్టుల్లో ప్రావీణ్యం సంపాదించాను. ఉపాధ్యాయులు ప్రతి విద్యార్థిపై ప్రత్యేక శ్రద్ధ కనబర్చేవారు. అర్థం కాని అంశాలపై టీచర్లు ఓపికగా చెప్పేవారు. ఇక్కడి బోధనా విధానం రాష్ట్రస్థాయి మొదటి ర్యాంకు సాధించడానికి ఎంతగానో ఉపయోగపడింది.

## భవిష్యత్తులో వైద్యురాలుగా స్థిరపడతా..

మా నాన్న కృష్ణ ఈఎన్టీ డాక్టర్. అమ్మ సృజన డెంటిస్ట్. వారిద్దరూ వైద్యులైనా బిజీ లైఫ్‌లోనూ ప్రోత్సహిస్తూ అండగా నిలిచారు. నేను కూడా భవిష్యత్తులో వైద్యురాలుగా స్థిరపడాలనేది లక్ష్యం. అదే దిశగా అడుగులు వేస్తున్నాను. క్రమశిక్షణ, పక్కా ప్రణాళికతో చదివి 590కి పైగా మార్కులు సాధించాను.

## అవి కూడా దోహదం చేశాయి

చదువుతో పాటు పెయింటింగ్స్ కూడా వేస్తాను. ఖాళీ సమయాల్లో పెయింటింగ్ వేయడం, వ్యాస రచన పోటీల్లో పాల్గొనడం హాబీగా మార్చుకున్నాను. అనేక సందర్భాల్లో వ్యాసరచన పోటీల్లోనూ బహుమతులు గెలుచుకున్నాను. నా పెయింటింగ్ హాబీ రైటింగ్ బాగా ఉండడానికి ఉపయోగపడింది. అలాగే ఇంగ్లిష్‌లో కష్టతరమైన పదాలకు స్పెల్లింగ్స్ నిత్యం ప్రాక్టీస్ చేసేదాన్ని. దీనివల్ల ఆంగ్లంపై బాగా పట్టు పెరిగింది.



## పెండింగ్ కేసులను పరిష్కరించాలి

**అక్షరటుడే, కామారెడ్డి:** పెండింగ్ కేసులను త్వరితగతిన పరిష్కరించాలని ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశించారు. నస్రుల్లాబాద్ పోలీస్ స్టేషన్‌ను గురువారం తనిఖీ చేశారు. పెండింగ్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫిర్యాదులపై వెంటనే స్పందించాలని సూచించారు. ఆయన వెంట ఎస్సై లావణ్య, సిబ్బంది తదితరులున్నారు.



## ఉద్యోగ భద్రతపై సానుకూలంగా ప్రభుత్వం

**అక్షరటుడే, కామారెడ్డి:** పార్ట్‌టైం అధ్యాపకుల ఉద్యోగ భద్రతపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని తెలంగాణ యూనివర్సిటీ వీసీ యాదగిరి రావు అన్నారు. గురువారం ఆయన భిక్కనూరు సౌత్ క్యాంపస్‌లో సమ్మె చేస్తున్న ఉద్యోగులతో మాట్లాడారు. త్వరలోనే ఉద్యోగుల సమస్యలు పరిష్కారం అవుతాయని ఉన్నత విద్యా మండలి ఛైర్మన్ తమకు తెలిపారని వీసీ పేర్కొన్నారు. పార్ట్ టైం అధ్యాపకుల సమస్యలను పరిష్కరించడంలో తానెప్పుడూ ముందుంటానని చెప్పారు. వెంటనే సమ్మెను విరమించి విధులలో చేరాలని వారికి సూచించారు. కాగా.. వీసీ సూచన మేరకు అధ్యాపకులు సమ్మెను విరమించారు.

## చీఫ్ సెక్రెటరీని కలిసిన గడుగు గంగాధర్



**అక్షరటుడే, నిజామాబాద్ సిటీ :** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రెటరీగా బాధ్యతలు చేపట్టిన రామకృష్ణారావును రాష్ట్ర రైతు కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ కలిశారు. గురువారం హైదరాబాద్‌లో సీఎస్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఆయనతో పాటు భవానీ రెడ్డి, మెంబర్ సెక్రెటరీ గోవింద్ ఉన్నారు.




మాట్లాడుతున్న సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్‌రెడ్డి

## రాహుల్ గాంధీ ఒత్తిడితోనే కులగణన: మానాల

**అక్షరటుడే, ఇందూరు:** కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీ ఒత్తిడి మేరకే దేశంలో కేంద్రం కులగణన చేపట్టేందుకు ముందుకు వచ్చిందని రాష్ట్ర సహకార యూనియన్ లిమిటెడ్ ఛైర్మన్ మానాల మోహన్ రెడ్డి తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సుమారు ఐదేళ్లుగా కేంద్ర ప్రభుత్వంపై కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి తీసుకొస్తుందన్నారు. దేశంలో కులగణన జరిగితేనే ఓబీసీలకు న్యాయం జరుగుతుందని నమ్మిన వ్యక్తి రాహుల్ గాంధీ అన్నారు. దేశంలో జరిగే కులగణన ప్రక్రియను తెలంగాణని రోల్‌మోడల్‌గా తీసుకోవాలని రాహుల్ గాంధీ చెప్పారని గుర్తు చేశారు. సమావేశంలో రాష్ట్ర ఉర్దూ అకాడమీ ఛైర్మన్ తాహెర్ బిన్ హందాన్, జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ అంతిరెడ్డి రాజిరెడ్డి, ప్రచార కమిటీ మెంబర్ జావిద్ అక్రమ్, సీనియర్ నాయకులు రత్నాకర్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు విపుల్ గౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు నరేందర్ గౌడ్, ఎస్టి సెల్ జిల్లా అధ్యక్షుడు యాదగిరి, సంతోష్ సాయికిరణ్, శివ పాల్గొన్నారు.

## సర్వేతో తేలనున్న రోహింగ్యాల లెక్క

**అక్షరటుడే, ఇందూరు:** కేంద్ర ప్రభుత్వం నిర్వహించనున్న సర్వేతో దేశవ్యాప్తంగా రోహింగ్యాల లెక్కతేలిపోతుందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేష్ కులాచారి, అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ గుప్తా అన్నారు. గురువారం నగరంలోని నిఖిల్ సాయి చౌరస్తాలో ప్రధాని మోదీ, రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి, ఎంపీ అర్వింద్ ధర్మపురి చిత్ర పటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేబినెట్ నిర్ణయం మేరకే జనగణన.. కులగణన నిర్వహించనున్నారని తెలిపారు. దేశంలో కులగణన తమ ఒత్తిడి మేరకే నిర్వహిస్తున్నట్లు కాంగ్రెస్ చెప్పడం సిగ్గుచేటన్నారు. ప్రజల ఆకాంక్ష మేరకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని తెలిపారు.



మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే ధన్‌పాల్


WANTED TEACHERS

Trained & Experienced Graduates/Post Graduates to Teach the following subjects for high school classes.
**IIT Teachers:** Maths, Physics, Chemistry.
**High School:** All Subjects, Primary: All Subjects
**Pre-Primary:** Mother Teachers.
Fluency in English Essential
Selection will be made on the basis of Demonstration Class & Merit*
Drivers, cleaners & watchmen's.
**For a Reputed school in Nizamabad.**
**Address:** Near Radio station, Beside PF office, **Opp ESI Hospital, NIZAMABAD.**

Contact No: 7989161252, 9390112241

## గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్



**అక్షరటుడే, బాన్సువాడ:** గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ అని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. గురువారం వర్ని మండలం అంతాపూర్ తండాలో నూతనంగా నిర్మించిన జగదంబా మాత, సంత్ సేవాలాల్ మహారాజ్ విగ్రహ ప్రతిష్ఠాపన కార్యక్రమానికి హాజరయ్యారు. పౌరాదేవి పీఠాధిపతి సంత్ బాబుసింగ్ మహారాజ్‌తో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చెడుమార్గాన్ని వీడి ఆధ్యాత్మిక మార్గంలో పయనించేలా సేవాలాల్ మహారాజ్ ఎంతగానో కృషి చేశారని కొనియాడారు. కార్యక్రమంలో బంజారా సేవా సంఘం జిల్లా అధ్యక్షుడు బద్యానాయక్, పోచారం సురేందర్ రెడ్డి, తండానాయక్ పాల్గొన్నారు.

## ఎల్లారెడ్డి బస్టాండ్‌ను త్వరలోనే ప్రారంభిస్తాం



పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు

**అక్షరటుడే, ఎల్లారెడ్డి:** పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో పనులన్నీ పూర్తిచేసి 15 రోజుల్లోనే ప్రారంభిస్తామని ఎమ్మెల్యే మదన్‌మోహన్ రావు పేర్కొన్నారు. గురువారం బస్టాండ్‌లో జరుగుతున్న పనులను, ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణాన్ని పరిశీలించారు. ఆస్పత్రి నిర్మాణాన్ని వేగవంతం చేయాలని కాంట్రాక్టర్లకు సూచించారు. బస్టాండ్, ఆస్పత్రి నిర్మాణం కోసం ఆర్థిక మంత్రితో మాట్లాడి రూ.4 కోట్లు విడుదల చేయించామని పేర్కొన్నారు. ఆయనతో కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## 7వ తేదీ వరకు ఆస్తిపన్నుపై రాయితీ

**అక్షరటుడే, ఆర్మూర్:** ఆస్తి పన్నుపై 5శాతం రాయితీ గడువును ఈనెల 7వ తేదీవరకు పొడిగించినట్లు కమిషనర్ రాజు తెలిపారు. గురువారం ప్రకటన విడుదల చేశారు. 2025- 26కు గాను ముందస్తుగా చెల్లించే పన్నుపై ఈ సౌలభ్యం ఉందన్నారు. 2020లో ఎల్ఆర్ఎస్ కింద దరఖాస్తు చేసుకున్న ప్లాట్ల యజమానులు, ప్రభుత్వం కల్పిస్తున్న 25శాతం రాయితీని ఈనెల 3వ తేదీ వరకు ప్రభుత్వం పొడిగించిందన్నారు.

పట్టణంలోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రి సమస్యలకు నిలయంగా మారింది. ఆస్పత్రిలో పార్కింగ్ సమస్య తలనొప్పిగా మారింది. ఆస్పత్రి లోపలికి వెళ్లే మార్గం ఇరుకుగా ఉండడం.. లోపల కార్లు, ఆటోలు పార్కింగ్ చేసి ఉంటుండడంతో అంబులెన్స్‌లు వచ్చి వెళ్లేందుకు తీవ్ర ఇబ్బందిగా మారింది. అత్యవసర పరిస్థితుల్లో ఉన్న రోగుల పరిస్థితి ఏమిటని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. - అక్షరటుడే, కామారెడ్డి



### జీజీహెచ్‌లోకి

# అంబులెన్స్‌లు వెళ్లేదెట్లా..!

▪ పార్కింగ్ స్థలం లేక ఆస్పత్రి ఎదుట వాహనాల పార్కింగ్ ▪ అంబులెన్స్‌లు వెళ్లేందుకు అవస్థలు ▪ రోగులకు ఇబ్బందులు

ఆస్పత్రి వద్ద పార్కింగ్ స్థలం లేక ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గురువారం మధ్యాహ్నం ఒకే సమయంలో మూడు 108 అంబులెన్సులు జీజీహెచ్‌కు వచ్చాయి. పార్కింగ్ స్థలంలో అప్పటికే వైద్యులకు సంబంధించిన కార్లు ఉన్నాయి. బైకులు, ఆటోలతో ఆస్పత్రి ప్రాంగణం కిక్కిరిసిపోయింది. ఈ క్రమంలో రోగులను తీసుకుని వచ్చిన 108 వాహనాలు కనీసం అక్కడ యూటర్న్ తీసుకుని వెళ్లేందుకు కూడా అవకాశం లేకుండా పోయింది.

**సెక్యూరిటీ సిబ్బందికి కష్టాలు..**

ఆస్పత్రి సెక్యూరిటీ సిబ్బంది అతికష్టం మీద బైక్‌లను, ఆటోలను పంపించి 108 వాహనాల రాకపోకలకు లైన్ క్లియర్ చేశారు. జీజీహెచ్‌కు రోగుల సంఖ్య రోజురోజుకూ పెరుగుతుండడంతో పాటు వాహనాల రద్దీ కూడా పెరిగింది.

ఆస్పత్రిలో పార్కింగ్ స్థలం లేక వాహనాలకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి. పార్కింగ్ విషయం సెక్యూరిటీ గార్డులకు తలనొప్పిగా మారుతోంది. కొందరు వాహనదారులు గార్డులపై దాడులకు యత్నించిన ఘటనలూ ఉన్నాయి. ఆస్పత్రిలో పార్కింగ్‌ను క్రమబద్ధీ కరించాలని.. అంబులెన్స్‌లు స్వేచ్ఛగా వచ్చివెళ్లేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.



## కరెంట్ తీగలు.. కదిలిస్తే కష్టాలు..

విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఇళ్లపై నుంచి వెళ్తుండడంతో గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలోని చిన్న రాంపూర్‌లో ప్రతిరోజూ విద్యుత్ అంతరాయం ఏర్పడుతోందని వాపోతున్నారు. అలాగే గ్రామంలోని చాలా చోట్ల ఇళ్లపై నుంచి తీగలు వెళ్తున్నాయని.. గ్రామంలో ఏ ఇంటి పైకప్పుపై కూనలు కప్పుకున్నా.. విద్యుత్ నిలిపేస్తున్నారని అసహనం వ్యక్తం చేస్తున్నారు. అసలు ఇళ్లపై నుంచి తీగలు వెళ్లకపోతే ఈ సమస్య ఉండేది కాదని గ్రామస్థులు చెబుతున్నారు. – అక్షరటుడే, బాన్సువాడ

## పొలం పనులకు వెళ్లిన మహిళ మృతి

**అక్షరటుడే, కామారెడ్డి:** వ్యవసాయ పనుల కోసం వెళ్లిన ఓ మహిళ అక్కడే చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన కామారెడ్డి మున్సిపాలిటీ పరిధిలోని సరంపల్లి శివారులో బుధవారం రాత్రి చోటుచేసుకుంది. గ్రామస్థులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం.. కామా రెడ్డి మండలం నర్సన్నపల్లికి చెందిన చిదుర కవిత(40) బుధవారం సాయంత్రం వ్యవసాయ పనుల నిమిత్తం సరంపల్లి శివారులోని పొలం వద్దకు వెళ్లింది. రాత్రయి నా ఇంటికి తిరిగి రాకపోయేసరికి కుటుంబ సభ్యులు వెళ్లి చూడగా చెట్టుకు చీరతో ఉరేసుకుని కనిపించింది. పోలీసులకు సమాచారం ఇవ్వగా వారు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఈ సందర్భంగా ఎస్సై రాజు మాట్లాడుతూ గుర్తు తెలియని వ్యక్తులు చీరతో ఉరివేసి ఆభరణాలు ఎత్తుకెళ్లారని మృతురాలి భర్త గంగారెడ్డి ఫిర్యాదు చేశారని భర్త ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నామన్నారు.



నగరంలో ర్యాలీ నిర్వహిస్తున్న ఏఐటీయూసీ నాయకులు



ఆర్మూర్ పట్టణంలో..



బిచ్కుందలో..

## ఘనంగా మేడే

ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో మేడేను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా కూడళ్లలో ఎర్రజెండాలను ఆవిష్కరించారు. అనంతరం వక్తలు మాట్లా డుతూ.. అమెరికాలోని చికాగోలో సమ్మె చేస్తున్న కార్మికు లపై పోలీసులు కాల్పు లు జరప గా అనేకమంది అమరులయ్యా రన్నారు. ఈ ఘటనకు గుర్తుగా మేడే జరుపుకుంటున్నా మని తెలిపారు. కార్మికుల పోరాట ఫలితమే కార్మిక చట్టా లు అమల్లోకి వచ్చాయన్నారు. - అక్షరటుడే, నెట్‌వర్క్



పిట్లం మండలంలో..



ఆలూరు మండల కేంద్రంలో..



బాన్సువాడ పట్టణంలో..



బాన్సువాడ మండలంలోని బోర్లంలో..



బాన్సువాడలో..



కోటగిరిలో..



లింగంపేట మండల కేంద్రంలో..

## టెక్నికల్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గం

**అక్షరటుడే, బాన్సువాడ:** కామారెడ్డి జిల్లా టెక్నికల్ అసిస్టెంట్ల నూతన కార్యవర్గాన్ని గురువారం బాన్సువాడలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కృష్ణగౌడ్ ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. అధ్యక్షుడిగా గంగాధర్ (బాన్సువాడ), కార్యదర్శిగా జగదీశ్వర్ రెడ్డి(సదాశివనగర్). కోశాధికారిగా భాస్కర్ (రాజంపేట) ఉపాధ్యక్షులుగా ముజీబ్, బలరాం, రాజు, చంద్రశేఖర్, నరేశ్, కార్యవర్గ సభ్యులుగా లింగం, సాయిలు, రాజు, లావణ్య, స్వప్న, సత్య ప్రసాద్, బాలాజీ, శ్రీకాంత్, సలహాదారులుగా సంతోష్, ఆనంద్, హకీమ్, నర్సయ్య ఎన్నికయ్యారు.

## రెండు ఇసుక ట్రాక్టర్ల సీజ్..



**అక్షరటుడే, ఇందల్వాయి:** మండల పరిధిలోని లింగాపూర్ వాగులో రెండు ఇసుక ట్రాక్టర్లను పోలీసులు సీజ్ చేశారు. వారు తెలిపిన సమాచారం మేరకు.. వాగు నుంచి తెల్లవారుజామున ఇసుకను తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో దాడులు చేశారు. ఈ సందర్భంగా రెండు ట్రాక్టర్లను సీజ్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు.